సాక్షి తిరుపతి

శనివారం : 11 : నవంబర్ : 2023



వైభవంగా పవిత్రాల సమర్పణ

శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.
- IIIలో



గ్రంథాలయ వారోత్సవాలు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయ ఇన్‌చార్జ్ పున్నాగు మురళీబాబు తెలిపారు.
- IIIలో



13న స్విమ్స్ ఓపీకి సెలవు

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 13న స్విమ్స్ ఆస్పత్రిలో ఓపీ, ఓటీ సేవలకు సెలవు ప్రకటించారు.
- IIIలో

న్యూస్‌రీల్

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. గురువారం అర్ధరాత్రి వరకు 56,723 మంది స్వామివారిని దర్శించుకోగా 21,778 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.37 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

చెకుముకి పరీక్షకు విశేష స్పందన



శ్రీకాళహస్తి నియోజకవర్గం పెద్దకన్నలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

తిరుపతి ఎడ్యుకేషన్: చెకుముకి సైన్స్ సంబరాలు–2023లో భాగంగా శుక్రవారం జన విజ్ఞాన వేదిక(జేవీవీ) ఆధ్వర్యంలో తిరుపతి జిల్లాలో పాఠశాల స్థాయిలో నిర్వహించిన చెకుముకి పరీక్షకు విశేష స్పందన లభించిందని జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రెడ్డెప్ప తెలిపారు. జిల్లా విద్యాశాఖ సహకారంతో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించిన ఈ పరీక్షను దాదాపు 25వేల మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నట్టు వెల్లడించారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మండల, జిల్లా స్థాయిలో పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపారు. చెకుముకి పరీక్ష నిర్వహణకు సహకరించిన జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వీ.శేఖర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పంట పొలాలపై ఏనుగుల దాడి



పంట నష్టాన్ని చూపుతున్న రైతులు

పాకాల: మండలంలోని ఈ–పాలగుట్టపల్లి పంచాయతీ పరిధిలోని పంట పొలాలపై ఏనుగుల గుంపు దాడి చేసిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. శుక్రవారం స్థానిక రైతులు మాట్లాడుతూ పంటలపై రాత్రి ఏనుగుల గుంపు దాడి చేసిందని, పెద్ద శబ్దాలు చేయగా.. ఏనుగులు అడవిలోకి పారిపోయాయని తెలిపారు. ఏనుగుల దాడిలో వెంకటరామాపురానికి చెందిన బాలరాజునాయుడు, పాలగుట్టపల్లి చెందిన రఘునాథరెడ్డి, గురప్పనాయుడులు సాగు చేసిన వరి, టమాట, అరటి పంటలు పూర్తిగా ధ్వంసమైనట్టు తెలిపారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించండి



మాట్లాడుతున్న డీపీటీవో చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్: ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తిరుపతి బస్టాండ్‌కి చెందిన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈడీ గిడుగు వెంకటేశ్వర్లు రెండు రోజుల పర్యటనలో భాగంగా తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌ను పరిశీలించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్గో వ్యాపారాన్ని విస్తరించాలని వెల్లడించారు. ఈ సమీక్షలో డెప్యూటీ సీటీఎం భాస్కర్‌రెడ్డి, ఏటీఎం రామచంద్రనాయుడు, డిపో మేనేజర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితా రూపొందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో నిషాంత్‌రెడ్డి

తిరుపతి అర్బన్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలతోపాటు వర్నలబుల్ పోలింగ్ కేంద్రాల జాబితాను స్పష్టంగా సిద్ధం చేయాలని ఆర్డీవో నిషాంత్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. తమ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఆయన అధికారులతోపాటు చంద్రగిరి నియోజకవర్గ నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అతిక్రమిచిన వివరాలు, కేసులు నమోదు చేసిన వివరాలు సిద్ధంగా ఉంటేనే బైండ్ ఓవర్ చేయడానికి వీలుంటుందని వివరించారు.

బ్రహ్మోత్సవం..ఆరంభం



ధ్వజపటాన్ని ఎగురవేస్తున్న అర్చకులు

తిరుచానూరు (చంద్రగిరి): శ్రీవారి దేవేరి శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు ధ్వజారోహణం నిర్వమించారు. ధనుర్లగ్నంలో గజ చిత్రపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేసి తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. రాత్రి చిన్నశేష వాహనంపై వెన్నముద్ద కృష్ణుడిగా అమ్మవారు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు.

సాంస్కృతిక వైభవం

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలతోపాటు పలు వేదికలపై నిర్వహిస్తున్న ధార్మిక, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. చిన్నశేష వాహన సేవలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాకారులు చక్కటి కళారూపాలను ప్రదర్శించారు. ఎస్వీ సంగీత, నృత్య కళాశాలకు చెందిన విద్యార్థులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు, గరుత్మంతుడు, ఆంజనేయ స్వామి వేషధారణలతో ఉండగా, ఇతర విద్యార్థులు అన్నమయ్య సంకీర్తనలకు లయబద్ధంగా సంప్రదాయ నృత్యం చేశారు. లంబాడి నృత్యం, దింసా నృత్యం, కరగం, వీరనాట్యం, భరతనాట్యం ఆకట్టుకున్నాయి.



ధ్వజస్తంభానికి మొక్కుతున్న డెప్యూటీ సీఎం నారాయణస్వామి



కృష్ణావతారం!



చిన్న శేష వాహనంపై ఊరేగుతున్న పద్మావతి అమ్మవారు

ఎత్తర పేదల జెండా!



వడమాలపేట మండలం, అప్పలాయగుంట సచివాలయ పరిధిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మంత్రి ఆర్కే రోజా



కోట: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే?(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఊరూరా అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ నేతలు సంక్షేమ బోర్డులను ఆవిష్కరిస్తున్నారు. పార్టీ జెండా ఆవిష్కరించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. రాత్రి అక్కడే బసచేసి గ్రామస్తులతో మమేకమవుతున్నారు. ఆపై సమస్యలు పరిష్కరించి ఇంటికి చేరుకుంటున్నారు. శుక్రవారం ఉదయం వడమాలపేట మండలం, అప్పలాయగుంట సచివాలయ పరిధిలో మంత్రి ఆర్కే రోజా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గూడూరు నియోజకవర్గంలోని కోట మండలం, ఆరూరులో ఎమ్మెల్యే వెలగపల్లె వరప్రసాద్‌రావు, అలాగే చిల్లకూరు మండలంలోని చెడిమాలలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పాల్గొని సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. వెంకటగిరి నియోజకవర్గంలోని వెంకటగిరి టౌన్, బంగారుపేట, బాలాయపల్లెలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాళెం మండలం లింగమనాయుడుపల్లె, బుచ్చినాయుడుకండ్రిగ గ్రామాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. శ్రీకాళహస్తి నియోజవర్గ పరిధిలోని అమ్మపాళెం గ్రామంలో స్థానిక నేతలు హాజరయ్యారు. తిరుపతి, చంద్రగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లో ఆయానియోజకవర్గాల నేతలు పాల్గొన్నారు.
– తిరుపతి అర్బన్




చిల్లకూరు: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ మేరిగ



నిద్రకు ఉపక్రమించే ముందు శుభరాత్రి తెలుపుతున్న మంత్రి రోజా



సైదాపురం: వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షుడు రామ్‌కుమార్‌రెడ్డి



వరదయ్యపాళెం: సీఎల్‌ఎన్‌పల్లెలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

వైభవంగా బంజారాల మహా భోగ్ ఉత్సవం



హథీరాం బావాజీ బర్సి యాత్ర

తిరుపతి కల్చరల్: తిరుమల శ్రీవారి పరమ భక్తుడు హథీరాం బావాజీ బర్సి ఉత్సవాల్లో భాగంగా హథీరాంజీ మఠం పరిరక్షణ సమితి జాతీయ కన్వీనర్ బి.శివనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ రోడ్డు లోని హథీరాంజీ మఠంలో మహా భోగ్ ఉత్సవం వేడుకగా నిర్వహించారు. మహిళల బంజారా సాంప్రదాయ నృత్యాలు, భజనలు, పాటల ఆలపించి ఆకట్టుకున్నారు. ఉత్సవం అనంతరం హథీరాంజీ మఠం నుంచి తిరుమలలోని హథీరాంజీ సమాధి వరకు సేవాలాల్ జ్యోతి కమండలంతో పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘ నేతలు డీటీ.నాయక్, దుగ్గారామ్, కేపీ.నాయక్, మాజీ మంత్రి జగన్నాథ్ నాయక్, మాజీ ఎంపీ తులసీరాం నాయక్, వెంకటరమణ నాయక్, చక్రి నాయక్, అశోక్ నాయక్, హరినాయక్, కిషోర్ నాయక్, సామ్రాజ్ నాయక్, బంజారాలు పాల్గొన్నారు.

ఆయుర్వేదంపై ప్రజలకు అవగాహన



మాట్లాడుతున్న టీటీడీ జేఈఓ సదాభార్గవి

తిరుపతి కల్చరల్: ప్రస్తుత పరిస్థితుల్లో ఆయుర్వేద వైద్యంతో కలిగే ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని టీటీడీ జేఈవో సదాభార్గవి తెలిపారు. భగవాన్ ధన్వంతరి జయంతి సందర్భంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని శుక్రవారం ఎస్వీ ఆయుర్వేద కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఈవో పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా పాఠశాల, కళాశాల విద్యార్థులకు కూడా ఆయుర్వేద వైద్యం గురించి అవగాహన కల్పించాలన్నారు. ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేణు దీక్షిత్, డాక్టర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

తరిమేశారు!

- శ్రీకాళహస్తిలో టీడీపీ నేతల మాయాజాలం
- రూ.కోట్ల విలువచేసే 500 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ
- సబ్ డివిజన్లు చేసి ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు
- ఒక్కొక్కరూ 30 ఎకరాల చొప్పున ఆక్రమించి దర్జాగా సాగు
- నాడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎస్సీ, ఎస్టీలు చేసుకుంటున్న భూముల్లో పాగా



శ్రీకాళహస్తి-పల్లంపేట మార్గంలో గయాలు భూమిని ఆక్రమించుకుని వరి నాట్లు వేసేందుకు సిద్ధం చేసిన కబ్జారాయుళ్లు

సాక్షి, తిరుపతి: టీడీపీ అధికారంలో ఉన్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీలు సాగు చేసుకుంటున్న గయాలు(పచ్చిక బయలు) బీడు భూములను ఆ పార్టీ నేతలు ఆక్రమించుకున్నారు. కబ్జా చేసిన ఆ భూములకు సంబంధించి కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో సబ్ డివిజన్‌చేసి వారి పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ భూములు కొనుగోలు చేసినట్లు ఆన్‌లైన్‌లో చూపించారు. శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని మారుమూల గ్రామమైన గంగలపూడిలో జరిగిన ఈ భూ ఆక్రమణల పర్వం ఆలస్యంగా వెలుగుచూసింది. శ్రీకాళహస్తి పట్టణం నుంచి సుమారు 15 కి.మీ దూరంలో ఉన్న గంగలపూడి గ్రామం వేలవేడు రెవెన్యూ పరిధిలో సర్వే నం.2లో 428.64 ఎకరాల గయాలు (పచ్చిక బయలు) భూములు ఉన్నాయి. శ్రీకాళహస్తి–పల్లంపేటకు వెళ్లే మార్గంలో ఉన్న ఈ భూముల్లో స్థానికులు పశువుల మేతకు వినియోగించుకునే వారు. కొంతకాలం తర్వాత భూములు బీడుగా ఉన్నాయని ఎస్సీ, ఎస్టీలు కొందరు ఎకరం చొప్పున సాగులోకి తెచ్చారు. అప్పట్లో అధికారులు కూడా వారికి పట్టాలు ఇప్పిస్తామని హామీ కూడా ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక కొందరు పెత్తందారులు ఎస్సీ, ఎస్టీలను అక్కడి నుంచి తరిమేశారు. కాస్త గట్టిగా నిలబడ్డ వారికి ఎకరం రూ.10 వేలు లేదా రూ.20 వేలు ఇచ్చి పంపేశారు. రికార్డుల్లో ఎస్సీ, ఎస్టీల పేర్లు లేకపోయినా కొందరు పెత్తందారులు మరళా ఆ భూముల్లోకి ప్రవేశించకుండా అగ్రిమెంట్ పత్రం రాసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.


ఎటువంటి అధికారం లేకపోయినా..

వేలవేడు రెవెన్యూ పరిధిలోని గయాలు భూములపై టీడీపీ నేతలకు ఎటువంటి అధికారం లేకపోయినా ఎస్సీ, ఎస్టీలను తరిమేసి దర్జాగా సాగు చేసుకుంటున్నారు. ఆ తర్వాత అధికారాన్ని ఉపయోగించుకుని కొందరు సర్వే నంబర్‌ని డివిజన్ చేసినట్టు, ఆ భూములు వారివే అన్నట్టు రికార్డులు సృష్టించుకున్నారు. అయితే ఆ పత్రాలేవీ వారు బయటపెట్ట లేదు. స్థానికులు అడిగితే ఆ భూములు తమవే అని, కొనుగోలు చేసుకున్నామని చెప్పుకుంటున్నారు. అదేవిధంగా సర్వే నం.2పీలోని 18 ఎకరాలపై చిలుకు భూమిని సైతం ఆక్రమించుకుని సాగుచేసుకుంటున్నారు. ఆక్రమణల విషయంపై స్థానికులు అనేక పర్యాయాలు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేశారు. అధికారులు స్పందించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎకరం భూమి విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందని అంచనా.

అక్రమార్కులంతా బొజ్జల అనుచరులే

వేలవేడు పరిధిలోని 500 ఎకరాలే కాదు.. నియోజకవర్గ పరిధిలో టీడీపీ శ్రేణులు నాడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా భూ ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రభుత్వ భూములకు కొందరు అధికారులు అండదండలు మెండుగా ఉండడంతో దర్జాగా సాగు చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శ్రీకాళహస్తి మండలం, వాగివేడు పరిధిలోని వెంగళ్లపల్లిలో టీడీపీ శ్రేణులు సుమారు 50 ఎకరాల అనాధీనం భూమిని కొన్నేళ్లుగా ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారు. భూ ఆక్రమణలపై పలుమార్లు స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. సాక్షి దినపత్రికలోనూ ఈనెల 7న 'శ్రీకాళహస్తిలో బొజ్జల అనుచరుల భూ కబ్జా' శీర్షికన వెలుగులోకి తీసుకొచ్చింది. ఆక్రమణల విషయంపై రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేకపోవడంతో స్థానికులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

“ విచారణ చేసి చర్యలు తీసుకుంటాం



వేలవేడు రెవెన్యూ పరిధిలో ఒకే ఒక్క బ్లాక్‌లో మొత్తం 900 ఎకరాల భూమి ఉంది. అయితే గతంలో ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసి ఉన్నారు. కొంత క్వారీలకు కూడా అనుమతులు ఇచ్చి ఉన్నారు. ఆ భూములను ఎవరెవరు ఆక్రమించుకున్నారనే విషయంపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతాం. ఆక్రమణలు నిజమని తేలితే చర్యలు తీసుకుంటాం.
– రవిశంకర్‌రెడ్డి, ఆర్డీఓ, శ్రీకాళహస్తి

జాగ్రత్తలతోనే ఆనంద దీపావళి



ఎయిర్ బైపాస్ రోడ్డు సమీపంలోని టపాసుల దుకాణాలు

- ప్రమాదకరమైన టపాసుల జోలికి వెళ్లొద్దు
- గుర్తింపు పొందిన దుకాణాల్లోనే టపాకాయలు కొనుగోలు చేయండి



రమణయ్య, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి

తిరుపతి అర్బన్: 'జీవితంలో అందరూ ఇష్టపడి, ఆనందంగా జరుపుకునేది దీపావళి. చిన్నాపెద్దా తేడాలేకుండా టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకుంటారు. అలాంటి సందర్భాల్లో కొందరు అజాగ్రత్త కారణంగా పెను ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. అలాంటి వాటిని చిన్నచిన్న జాగ్రత్తలతో పూర్తిగా నివారించవచ్చు' అని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు పొందిన దుకాణాల్లో మాత్రమే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటికే ప్రజలతో పాటు వ్యాపారాలకు అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. అయినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని, అందువల్లే చాలా ఇబ్బందులు తలెత్తుతుంటాయని చెప్పారు. అలాంటి పరిస్థితులకు తావులేకుండా నిబంధనకనుగుణంగా దీపావళి జరుపుకోవాలని కోరారు. ప్రమాదాలకు అవకాశం ఇవ్వొద్దని చెప్పారు. ప్రమాదాలు చోటుచేసుకుంటే వెంటనే అగ్నిమాపక కేంద్రాలకు చెందిన అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. టపాసులు కాల్చే సమయంలో నీటిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రధానంగా పర్యావరణానికి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే గ్రీన్ క్రాకర్స్‌ను వినియోగించాలన్నారు.

అగ్నిమాపక కార్యాలయం, ఉద్యోగుల ఫోన్ నంబర్లు

తిరుపతి	- 9963736778, 0877-2260101
పాకాల	- 9963736957, 08585-222101
పుత్తూరు	- 9963735763, 08577-263000
సత్యవేడు	- 9963736383, 9493207101
శ్రీసిటీ	- 9963736383, 9398732101
శ్రీకాళహస్తి	- 9963735672, 08578-222299
తిరుమల	- 9963736293, 0877-2277299
గూడూరు	- 9963734305, 08624-251899
కోట	- 9963735036, 08624-251899
నాయుడుపేట	- 9963734723, 08623-277301
సూళ్లూరుపేట	- 9963734761, 08623-242211
వెంకటగిరి	- 9963734624, 08625-256498

మునిరత్నం నాయుడుకి ఎమ్మెల్యే చెవిరెడ్డి పరామర్శ



మునిరత్నంనాయుడుని పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి మండలం, భీమవరం గ్రామానికి చెందిన టీడీపీ నేత మునిరత్నం నాయుడుని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్విమ్స్ ఆస్పత్రిలో శుక్రవారం పరామర్శించారు. అతనిపై జరిగిన దాడికి విచారం వ్యక్తంచేశారు. దాడికి పాల్పడిన వారెవ్వరినీ ఉపేక్షించబోనని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. పల్లెల్లో రాజకీయ గొడవలకు తావు లేకుండా ప్రశాంతతను కోరుకుంటానని, తప్పు ఎవరు చేసినా శిక్షకు సిద్ధ పడాల్సిందేనన్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేయగా ప్రమాదం లేదని వారు వివరించారు. అయినా సరే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి వైద్యులను కోరారు.

పట్టువస్త్రాల సమర్పణ



ఈవోకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న డాక్టర్ ప్రమీలాదేవి దంపతులు

శ్రీకాళహస్తి: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామికి చెన్నై అపోలో ఆస్పత్రి డైరెక్టర్ సి.ప్రతాప్‌రెడ్డి తరపున శుక్రవారం మాజీ ధర్మకర్తల మండలి సభ్యురాలు, డాక్టర్ ప్రమీలమ్మ పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ మేరకు వాటిని ఈఓ సాగర్ బాబు స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వారికి స్వామి అమ్మవార్లదర్శన ఏర్పాట్లు చేశారు.

బ్రహ్మాండంగా చెంగాళమ్మ పరమేశ్వరి బ్రహ్మోత్సవాలు



బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి జమాఖర్చు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: పట్టణంలోని శ్రీచెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలను అవినీతికి తావులేకుండా, ఎంతో పారదర్శకంగా నిర్వహించినట్టు స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. శుక్రవారం అమ్మవారి ఆలయ పరిధిలోని కల్యాణ మండపంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి బ్రహ్మోత్సవాలకు సంబంధించి జమాఖర్చుల విషయంలో శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులను ఆహ్వానించి జరిగిన బ్రహ్మోత్సవాల విషయంలో ఏం జరిగిందో చెప్పమని కోరారు. ఈ సందర్భంగా వారు ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఎంతో పారదర్శకంగా తన సొంత నిధులను కూడా వెచ్చించి తిరునాళ్లను జరిపించారని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ స్థానికుల మనోభావాలకు అనుగుణంగా తిరునాళ్లను జరిపించడంలో బాలచంద్రారెడ్డి సక్సెస్ అయ్యారన్నారు. ఆయన చేసిన కృషి వల్లే ఆలయానికి సమీపంలో సుమారు పది ఎకరాలకు పైగా పొలం సేకరించి దాన్ని తన సొంత నిధులతో చదును చేసి గ్రౌండ్‌గా తీర్చిదిద్దారన్నారు. అదేవిధంగా ఆలయానికి ఎదురుగా ఉన్న లెప్రసీ కాలనీకి ఎదురుగా ఉన్న వారికి వట్రపాళెంలో ఇళ్లు నిర్మించి ఇచ్చి అక్కడ ఖాళీ చేసి గాలిగోపురాన్ని నిర్వహించనున్నట్టు వెల్లడించారు. అనంతరం ఆలయ చైర్మన్ బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ చెంగాళమ్మ పరమేశ్వరి బ్రహ్మోత్సవాలకు సంబంధించి సుమారు 360 మంది దాతలు రూ.5 వేల నుంచి రూ.10 లక్షల దాకా ఇచ్చారన్నారు. తిరునాళ్లకు సంబంధించి రూ.2,98,81,459 కోట్లు విరాళాలుగా రాగా.. రూ.3,61,42,317 కోట్లు ఖర్చయిందని చెప్పారు. రూ.62,60,858 లక్షలు తక్కువ రావడంతో తన సొంత నిధులు వెచ్చించినట్టు స్పష్టం చేశారు. ఈ మేరకు శ్వేతపత్రం ఇస్తున్నట్టు వెల్లడించారు. ఆలయానికి సంబంధించి కాళంగినది ఒడ్డున గాలి గోపురం, స్నానాల ఘాట్, ఆలయం వెనుకవైపు కల్యాణ మండపాన్ని నిర్మించనున్నట్టు తెలిపారు. అలాగే కాళంగినదిపై నాలుగులేన్ల వంతెన నిర్మించేందుకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒప్పించి రూ.35 కోట్లు మంజూరు చేయించినందుకు ఆయన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, ఈఓ ఆళ్ల శ్రీనివాసులు రెడ్డి, ఆలయ పాలకమండలి సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంకా దినేష్‌కుమార్, కర్లపూడి సురేష్ కుమార్, ఓలేటి బాలసత్యనారాయణ, ఎంఎం పద్మజ, నాయుడుకుప్పం నాగమణి, చెల్లమ్మ, టీడీపీ నాయకులు వేనాటి సురేష్‌రెడ్డి, తిరుమూరు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


అంగన్‌వాడీలో ఘనంగా జన్మదిన వేడుకలు



పిల్లలకు కేక్ తినిపిస్తున్న సర్పంచ్ లలిత

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఒకే కాన్పులో జన్మించిన ముగ్గురు పిల్లల మూడో పుట్టిన రోజును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ లలిత పాల్గొన్నారు. పాపానాయుడుపేటకు చెందిన జే భారతి రెండేళ్ల క్రితం అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పౌష్టికాహారాన్ని తీసుకుని ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చిందన్నారు. ఈ మేరకు పిల్లల చేత కేక్ కట్ చేసి తినిపించారు. పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, గ్రామ సంరక్షణ మహిళా కార్యదర్శి నాగలక్ష్మి, ఏఎన్ఎం ఉషా, అంగన్‌వాడీ కార్యకర్త శారద తదితరులు పాల్గొన్నారు.

నిస్సాన్ మెగ్నేట్ షిఫ్ట్ ఏఎంటీ కార్ ఆవిష్కరణ



నిస్సాన్ షిఫ్ట్ ఏఎంటీ కార్‌ను ఆవిష్కరిస్తున్న షోరూం ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: రేణిగుంట రోడ్డులోని హిటాచ్ నిస్సాన్ కార్ షోరూంలో శుక్రవారం నిస్సాన్ మెగ్నెట్ ఈజెడ్-షిఫ్ట్ ఏఎంటీ కార్‌ను షోరూం ఎండీ సీ జగన్నాథరెడ్డి, డైరెక్టర్లు సీహెచ్ నిరంజన్, సీ హోషిమారెడ్డి, సీ భారతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షోరూం డైరెక్టర్ సీ నిరంజన్ మాట్లాడుతూ మేగ్నెట్ ఏఎంటీ కార్‌లో అనేక ఆధునిక ఫ్యూచర్స్‌తో పాటు దాని ధర రూ.6.49 లక్షలు మాత్రమేనన్నారు. ఈ కార్‌లో 205 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్, 336 బూట్ స్పేస్, 360 డిగ్రీస్ కెమెరా, 8 టచ్ స్క్రీన్, రివర్స్ కెమెరా, 16 అల్లాయ్ వీల్స్ వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. అంతేగాక అధిక మైలేజ్ 19.70 కిలోమీటర్స్, వైర్‌లెస్ కనక్టవిటీ, రేర్ ఏసీ వంటి సౌకర్యాలు కలిగి ఉందన్నారు. షోరూం జనరల్ మేనేజర్ ఎన్‌వీఎస్.శాస్త్రి, సేల్స్ మేనేజర్ మురళి పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి



మృతి చెందిన జగన్ (ఫైల్)

తడ: జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారు జామున గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ జేపీ శ్రీనివాసరెడ్డి కథనం.. సూళ్లూరుపేట మండలం, తోటకట్ల గ్రామానికి చెందిన పిచికారి జగన్(25) తడ ప్రాంతంలో తాపీ పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఇతనిని శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తల గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమైంది. మృతుని జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా తడ మండలం, కాశింగాడు కుప్పం గ్రామంలోని మృతుని సోదరికి సమాచారం అందించారు. కేసు దర్యాప్తులో ఉంది.

లారీ బోల్తా



బోల్తాపడ్డ లారీ

ఏర్పేడు: మండలంలోని మేర్లపాక వద్ద గురువారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు ఓ లారీ బోల్తాపడింది. స్థానిక సీఐ శ్రీహరి కథనం.. శ్రీకాళహస్తి నుంచి మైసూరుకు గోతాల లోడ్డుతో వెళుతున్న లారీ మేర్లపాక వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కేసు దర్యాప్తులో ఉంది.

వైభవంగా పవిత్రాల సమర్పణ



పవిత్రాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న అర్చకులు, అధికారులు



ధ్వజస్తంభానికి పవిత్రాలను ప్రతిష్ఠిస్తున్న అర్చకులు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. రెండు రోజు శుక్రవారం మధ్యాహ్నం 12 నుంచి ఒంటిగంట వరకు మూలవర్లు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్రాలు సమర్పించారు. అంతకుముందు ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణ మండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

13న స్విమ్స్ ఓపీకి సెలవు

తిరుపతి తుడా: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని స్విమ్స్ ఆసుపత్రిలో ఓపీ, ఓటీ సేవలకు సెలవు దినంగా ప్రకటించినట్లు డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13వ తేదీ సోమవారం సెలవు దినం కావడంతో అత్యవసర సేవలు మాత్రం కొనసాగుతాయని, అవుట్ పేషెంట్, శస్త్ర చికిత్సలు రద్దు చేసిన విషయాన్ని రోగులు, ప్రజలు గుర్తించి సహకరించాలన్నారు. 14వ తేదీ నుంచి యథావిధిగా అన్ని సేవలు కొనసాగుతాయని తెలిపారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పాకాల: దామలచెరువు శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ ఇన్‌చార్జ్ పున్నాగు మురళీబాబు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా చైర్మన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు, కార్యదర్శి శర్మ సూచనల మేరకు స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో జగనన్న విద్యా దీవెన, సంక్షేమ పథకాలపై వ్యాసరచన పోటీలు, విజయం ఇంగ్లిష్ మీడియం స్కూల్ గ్రంథాలయాలు, వాటి ఆవశ్యకతపై వక్తృత్వ పోటీలు, శ్రీ చైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో చిత్రలేఖనం పోటీలు, మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించామని తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు గ్రంథాలయ వారోత్సవాల చివరి రోజున బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

నాలుగు బైక్‌ల సీజ్

కలువాయి: ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాములు శుక్రవారం దాడులు నిర్వహించి నాలుగు బైక్‌లను సీజ్ చేశారు. ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్, రిజిస్ట్రేషన్ లేకుండా సంచరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్లుప్తంగా

సత్తా చాటిన విద్యార్థినులు


విద్యార్థినులను ప్రశంసిస్తున్న వెంకటేశ్వర్లు

తిరుపతి సిటీ: గేట్ కళాశాల విద్యార్థినులు టెన్నిస్‌లో ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన ఇంటర్ కళాశాల టోర్నమెంట్‌లో కళాశాలకు చెందిన సాహితీరాజ్, మోనికారెడ్డి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు చెప్పారు. విద్యార్థులకు మెమెంటో, షీల్డ్, ప్రశంసాపత్రాన్ని అందజేసి హర్షం వ్యక్తం చేశారు.

అమ్మ ఔన్నత్యానికి దర్పణం మాతృమూర్తి పుస్తకం


మాతృమూర్తి పుస్తక ఆవిష్కరణ

తిరుపతి కల్చరల్: రచయిత బాలసుబ్రమణ్యం రచించిన మాతృమూర్తి పుస్తకం అమ్మ గొప్పదనాన్ని, ఔన్నత్యాన్ని చాటి చెబుతుందని జాతీయ సంస్కృత వర్సిటీ కులపతి ఆచార్య జీఎస్ఆర్.కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలోని పరిపాలనా భవనంలో మాతృమూర్తి పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథి అడిషనల్ ఎస్పీ బీకే విమలకుమారి, హెచ్‌వోడీ ఆచార్య డి.ప్రమీలాదేవి, ఆచార్య జె.రమశ్రీ, ఫైనాన్స్ ఆఫీసర్ ఆచార్య చక్రవర్తి రాఘవన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య సాంబశివమూర్తి, డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ మేరి సుజాత, శేషు, అఘోర సుబ్రమణ్యం, మునిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అకౌంటింగ్ దినోత్సవం


మాట్లాడుతున్న కామర్స్ అధ్యాపకుడు మాసిలామణి

పాకాల: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో అకౌంటింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కామర్స్ అధ్యాపకుడు మాసిలామణి మాట్లాడుతూ అకౌంటింగ్ సంస్థలు ఆర్థిక కార్యకలాపాల ఫలితాలను కొలవడంలో ప్రధానపాత్ర వహిస్తాయన్నారు. డాక్టర్ రమణమ్మ మాట్లాడుతూ విద్యార్థులకు అకౌంటింగ్‌తో పాటు అకౌంటబులిటీకి కూడా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ బెహరా, డాక్టర్ ఈశ్వర్‌బాబు, వినోద్, లక్ష్మీ ప్రసన్న, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్స్‌కు నిత్యావసర సరుకులు



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దీపావళి కానుకగా శుక్రవారం 30 మంది ట్రాన్స్ జెండర్లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో భవానినగర్‌లోని వీహెచ్ఎస్ వన్ స్టాప్ సెంటర్‌లో ఘనంగా దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉయ్ సపోర్ట్ వ్యవస్థాపకురాలు తహసున్నీసా బేగం మాట్లాడుతూ ఏ ఒక్క ట్రాన్స్ జెండర్‌కైనా వ్యక్తిగతంగా చదువుపై అవగాహన ఉండి వేరే పనులపై శ్రద్ధ ఉన్నవారు ముందుండి వారికి సాయం చేస్తామన్నారు. వీహెచ్ఎస్ వన్ స్టాప్ సెంటర్ కోఆర్డినేటర్ అపర్ణ, మురళి ఆధ్వర్యంలో 30 మంది ట్రాన్స్ జెండర్లకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నరేంద్రనాథ్, నాగార్జున, నడ్డినారాయణ, ముఖేష్, ఉయ్ సపోర్టు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సంధ్య, శివకుమార్, సదా, యోగి పాల్గొన్నారు

పంట నమోదు తప్పనిసరి


పంట నమోదు పత్రాలను అందజేస్తున్న ఏఓ విజయభాస్కర్

చంద్రగిరి: మండలంలోని రైతులు తాము పండిస్తున్న పంటల వివరాల నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో 2023వ సంవత్సరం ఖరీఫ్ సీజన్ గాను రైతులకు పంట నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించి పంట నమోదైన రైతులకు ధృవీకరణ కోసం డిజిటల్ పత్రాలను రైతులకు అందజేశారు. ఏడీఏ కే మనోహర్ బాబు పాల్గొన్నారు.

లక్షలాది పేదలకు సురక్ష


క్యాంపు పరిశీలనలో తిరుపతి డీఎంహెచ్ఓ శ్రీహరి


రోగులకు చికిత్సలందిస్తున్న వైద్యులు

ఉమ్మడి జిల్లాలో సురక్ష వివరాలు	
నిర్వహించాల్సిన వైద్య శిబిరాలు	1035
ఇప్పటివరకు నిర్వహించినవి	1028
గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టినవి	899
పట్టణ ప్రాంతాల్లో నిర్వహించినవి	129
వినియోగించుకున్న వారి సంఖ్య	4,13,875
వీరిలో మహిళలు	2,28,939
వైద్య సేవలు పొందిన పురుషులు	1,84,936
కొత్తగా షుగర్ బాధితుల సంఖ్య	15,203
కొత్తగా చేరిన బీపీ బాధితులు	20,341
నేత్ర సమస్యలున్నవారు	59,623
కళ్లద్దాలు పొందిన వారు	35,615
కంటి శస్త్ర చికిత్స పొందినవారు	269
రక్తహీనత ఉన్నవారు	70,335
క్షయతో బాధపడుతున్న వారు	527
టీబీ పరీక్షలు చేయించుకున్నవారు	13,374
కొత్తగా గుర్తించిన టీబీ బాధితులు	63
ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రికి రెఫర్స్	6,683
ఆరోగ్య శ్రీ సేవలు పొందినవారు	2,802

పేదలకు మెరుగైన వైద్యం ఉచితంగా అది కూడా గడప వద్దకే చేరాలని జగనన్న ప్రభుత్వం నిర్ణయించింది. మారుమూలన ఉన్న గ్రామానికి వైద్యులను పంపించింది. అదే కాకుండా ప్రతి ఇంటింటిని సర్వే చేసి, అనారోగ్య సమస్యలున్న వారికి వెదికి వెదికి వారికి వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా నెలన్నర క్రితం ప్రారంభించిన ఈ వైద్య శిబిరాలకు జనం తాకిడి పుంజుకుంది. ఉచితంగా వైద్య పరీక్షలు, చికిత్సలు చేసి మందులు, మాత్రలు పంపిణీ చేస్తూ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తోంది. దీంతో జగన్న ఆరోగ్య సురక్ష పేదలకు కొండంత బలాన్నిస్తోంది.

- ఉమ్మడి జిల్లాలో 1,028 వైద్య శిబిరాలు
- 4,13,875 మందికి వైద్యం
- ఉచితంగా పరీక్షలు, మాత్రలు పంపిణీ
- వెలుగుచూసిన బీపీ, మధుమేహం కేసులు

చిత్తూరు రూరల్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 15న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. 21,147 మంది వలంటీర్లు, 902 మంది మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, 1,333 మంది ఏఎన్ఎంలు, 3,247 మంది ఆశావర్కర్లు ఇంటింటికి వెళ్లి 29,51,448 మందిని ఆరోగ్య సర్వే చేశారు. స్మార్ట్ ఫోన్ ఉన్నవారికి ఆరోగ్య శ్రీ సిటిజన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. అనుమానిత వ్యక్తులకు బీపీ, మధుమేహం వంటి ఏడు రకాల పరీక్షలను ఇంటి వద్దే చేయించారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి టోకెన్లు ఇచ్చి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.

త్వరలో ముగియనున్న క్యాంపు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 30వ తేదీ నుంచి వైద్య శిబిరాలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని సమన్వయం చేసుకుని ముందస్తు ప్రణాళికతో క్యాంపులను విజయవంతంగా నడిపిస్తున్నారు. ఇందుకు 549 మంది స్పెషలిస్టు డాక్టర్లు, 258 మంది మెడికల్ ఆఫీసర్లను కేటాయించారు. వారు గుర్తించిన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు వైద్యసేవలను ఉచితంగా అందిస్తున్నారు. ఈ శిబిరాలకు జనం ఉదయం 9 గంటల నుంచే క్యూకడుతున్నారు. కార్పొరేట్ తరహాలో రోగుల వివరాలను పొందుపరచడం, వారికి ఫైల్స్ ఇవ్వడంతో పాటు ఉచితంగా చికిత్స చేస్తున్నారు. త్వరలో ఈ శిబిరాలు ముగియనున్నాయి.

పిల్లలకూ ఆరోగ్య సమస్యలు

దంత, చిన్న పిల్లల సమస్యలకూ అధికంగా ఓపీలొచ్చాయి. ఉచితంగా వైద్యం చేసి, మాత్రలు, మందులు పంపిణీ చేశారు. ఇలా సాయంత్రం వరకు హెల్త్ క్యాంపులో డాక్టర్లు, సిబ్బంది ప్రజలకు చికిత్స అందించడంలో బిజీ బిజీగా కనిపిస్తున్నారు. జనం కూడా ఓపికగా చికిత్స చేయించుకుంటున్నారు. అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సచివాలయ సిబ్బంది సహకారం అందిస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి.

పిల్లల నుంచి వృద్ధుల వరకు

పిల్లల నుంచి వృద్ధుల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష భరోసా ఇస్తోంది. వాడవాడలా ప్రభుత్వం శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం చేయించడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికంగా గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకున్నారు. ప్రధానంగా చిన్న పిల్లలు, వృద్ధులు కంటి సమస్యతో వస్తే వెంటనే కంటి పరీక్షలు చేసి కళ్ల అద్దాలు ఇచ్చేస్తున్నారు.

పేదల ఆరోగ్యమే ధ్యేయం



పేదలకు అందని ద్రాక్షగా ఉన్న వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. కొత్త ఆలోచనతో సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. పల్లెకు డాక్టరు రావడం ప్రజలు గొప్ప వరంలా భావిస్తున్నారు. ఇందులో కొందరు దాతలు కూడా స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. బీపీ, మధుమేహ పరీక్ష పరికరాలను అందజేశారు. వాటిని ఏఎన్ఎంలకు అందజేశాం. ఇంత మంది క్యాంపును సద్వినియోగం చేసుకుంటున్నారని ఊహించలేదు. ప్రణాళిక ప్రకారం కార్యక్రమం కొనసాగుతోంది.

– రవిరాజు, జిల్లా నోడల్ ఆఫీసర్, జగనన్న ఆరోగ్య సురక్ష

జల్లెడ పట్టారు



జగనన్న ఆరోగ్య సురక్షతో వలంటీర్లు, వైద్య సిబ్బంది సర్వే చేసి అనారోగ్య సమస్యలను జల్లెడ పట్టారు. దీంతో పలు వ్యాధులు బయటపడ్డాయి. ప్రధానంగా బీపీ, మధుమేహం, కంటి సమస్యలు, టీబీ, క్షయ వెలుగులోకి వచ్చాయి. వారంతా కూడా ఇప్పుడు చికిత్స తీసుకునే పనిలో పడ్డారు. సకాలంలో వారి తగిన వైద్యం చేసేందుకు ఈ సురక్ష అండగా నిలిచింది. చిత్తూరు జిల్లాలో రెండు చోట్ల మాత్రమే క్యాంపు నిర్వహించాల్సి ఉంది.

– ప్రభావతిదేవి, డీఎంహెచ్ఓ, చిత్తూరు జిల్లా

విజయవంతంగా నడిచింది



నెలన్నర రోజుల పాటు జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష తిరుపతి జిల్లాలో ఐదు ప్రాంతాల్లో మాత్రమే జరగాల్సి ఉంది. ఇప్పటి వరకు జరిగిన అన్ని ప్రాంతాల్లో విజయవంతంగా సాగింది. వైద్యాధికారులు బాధ్యతగా తీసుకుని కార్యక్రమాన్ని పూర్తి చేసుకుంటూ వచ్చారు. కొత్తగా మరికొంత మందికి వ్యాధులు బయటపడ్డాయి. వారందరూ కూడా జాగ్రత్తలు తీసుకుని వైద్యం చేయించుకోవాలి. నిర్లక్ష్యం వద్దు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్నారులకు ఈ క్యాంపు ఉపయోగకరంగా మారింది.

– శ్రీహరి, డీఎంహెచ్ఓ, తిరుపతి జిల్లా

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన మంత్రి నాగార్జున


మంత్రి పెద్దిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి నాగార్జున

తిరుపతి కల్చరల్: తిరుపతికి విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున శుక్రవారం గనులు, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రి వెంట ఏపీ బిషప్స్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్, మార్కెట్ చైర్మన్ బి.ఏడుకొండలు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఉన్నారు.

శ్రవణంలో విద్యార్థులకు క్రీడాపోటీలు

తిరుపతి అలిపిరి: తిరుపతి శ్రవణం ఇన్‌స్టిట్యూట్‌లోని పిల్లలకు బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఫ్లవర్ బాస్కెట్, బాల్ గేదరింగ్, హాపింగ్, రన్నింగ్ వంటి పోటీలు నిర్వహించి ప్రిన్సిపల్ వసంతమ్మ ఆధ్వర్యంలో విజేతలను ఎంపిక చేశారు.

ఘనంగా ప్రపంచ సైన్స్ దినోత్సవం

శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. దీనికి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజశేఖర్ హాజరయ్యారు. పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీలత మాట్లాడుతూ మానవుని జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను వివరించారు.

ఇంటింటికీ సంక్షేమం..సంతోషం


లబ్ధిదారుకు సంక్షేమ బుక్‌లెట్‌ను అందిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి.

వెంకటగిరిరూరల్ : నవరత్నాల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికీ సంక్షేమం .. సంతోషం అందిస్తున్నారని వెంకటగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టనంలోని 7వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్ పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చినహామీలను అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని కొనియాడారు. ఈ తరుణంలో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కె.చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, విబ్ పూజారి లక్ష్మి, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, కౌన్సిలర్లు శంకరయ్య, శ్రీనివాసులు, ప్రభావతి,వహీద, కల్యాణి, నాయకులు సీహెచ్ మురళీ, మల్లిరెడ్డి, తాజ్‌ఉద్దీన్, గణేష్‌రెడ్డి, పేచీరాజ్ పాల్గొన్నారు.

గత ఎన్నికల సంఘటనలపై నివేదిక


మాట్లాడుతున్న తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి హరిత

తిరుపతి తుడా: తిరుపతి నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో గత ఎన్నికల్లో జరిగిన సంఘటనలపై నివేదిక సిద్ధం చేయాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద జరిగిన సంఘటనలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులతో కమిషనర్ సమావేశమై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదిక సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, డీఎస్పీ సురేంద్ర రెడ్డి, సీఐ జయ నాయక్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా పవిత్రోత్సవాలు


ఆలయంలో హోమం చేస్తున్న వేదపండితులు

చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాం గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వైభవంగా పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యం, రక్షాబంధం తదితర పూజలను నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణతో పురోహితులు ఆలయంలో హోమం చేపట్టారు. కార్యక్రమాలను ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ చిల్లకూరు సాయికుమార్‌రెడ్డి పర్యవేక్షించారు.

దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాలు


సదుం: మంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

సదుం: దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏపీలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో వైఎస్సార్‌సీపీకి ఎనలేని ఆదరణ లభిస్తున్నట్టు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని చీకలచేనులో టీడీపీ నాయకులు నటరాజ, చంద్ర, నాగరాజు, శివ తదితరులతో పాటు ఇరవై మంది మంత్రి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని మంత్రి చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, గణేష్‌రెడ్డి, శ్రీరాములు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఈ-క్రాప్ నమోదు పత్రాలు


పాలిచెర్లలో వ్యవసాయాధికారి రమేష్


ఓజిలిలో ధృవీకరణపత్రాలను పంపిణీ చేస్తున్న ఏఓ విజయలక్ష్మి

గూడూరురూరల్ : మండలంలో ఈ-క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకు శుక్రవారం సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మండలంలోని పాలిచెర్ల రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయాధికారి రమేష్ మాట్లాడతూ అన్ని ఆర్‌బీకేల్లో సామాజిక తనిఖీ నిర్వహించి, వచ్చిన అభ్యంతరాలను సవరించి తుది జాబితాను ప్రదర్శిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు కె.శివ పాల్గొన్నారు.

ఓజిలి: రైతులు అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఏఓ విజయలక్ష్మి తెలిపారు. పంట నమోదు చేసుకున్న 1,037 మంది రైతులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో సిబ్బంది భావన పాల్గొన్నారు.

తక్కువ వడ్డీకే గృహ రుణాలు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జయప్రకాష్ బాబు తదితరులు

నాయుడుపేటటౌన్ : కార్పొరేట్ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకే ఎల్‌ఐసీలో హౌసింగ్ రుణాలు అందిస్తున్నట్లురీజనల్ మేనేజర్ జయప్రకాష్ బాబు తెలిపారు. శుక్రవారం పట్టణంలో ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌శాఖ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎల్ఐసీ రిజనల్ హెడ్ వైవీవీఎస్ రామకృష్ణా రావు, మేనేజర్(అపరేషన్) ఎస్.మానస, తిరుపతి క్లస్టర్ హెడ్ ఏఎస్ఆర్‌కే శ్రీనివాససాయి, ఏరియా మేనేజర్ ఎస్వీ బాబ్జి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

సైదాపురం: క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కారించడమే లక్ష్యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్టు జేసీ కూర్మనాథ్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ ఫిర్యాదులను నిర్ణీత కాల వ్యవధిలోపు పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్

సూళ్లూరుపేట : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలతో పాటు కేజీబీవీ, మోడల్‌స్కూల్, గురుకుల పాఠశాలల్లో 8,9,10 తరగతి విద్యార్థులకు శుక్రవారం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ శుక్రవారం నిర్వహించారు. మొత్తం 3,200 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో జేవీవీ సూళ్లూరుపేట కమిటీ బాధ్యులు రాజేష్, రామ్మూర్తి, భాస్కర్, మస్తాన్, సుబ్రమణ్యం, శామ్యూల్, జగన్నాథం పాల్గొన్నారు.

25 నుంచి కబడ్డీ పోటీలు

చిల్లకూరు : చిల్లకూరు, కోట, వాకాడు మండలాల్లోని యువతను ప్రోత్సహించేందుకు జిందాల్ పవర్ ప్రాజెక్టు తరపున జిందాల్ మెమోరియల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈనెల 25, 26వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ వారి సహకారంతో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తిగలవారు ఈ నెల 17వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. 8712695196,8712695183లలో సంప్రదించాలని కోరారు.

అవసరాల మేరకే పురుగు మందులు


మాట్లాడుతున్న వ్యవసాయ ఏడీఏ అనిత

సూళ్లూరుపేట రూరల్ : నాణ్యమైన దిగుబడి సాధించేందుకు రైతులు అవసరాల మేరకే మందులు వాడాలని ఏడీఏ అనిత తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏఏబీ చైర్మన్ మందా దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ రైతులకు వరిలో ఎరువుల యాజమాన్యం, సస్యసంరక్షణపై అవగాహన అవసరమని తెలిపారు. ఆయా ఆర్బీకేలో మందులు అందుబాటులో ఉంచామని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఓ కవిత పాల్గొన్నారు.

13న కేదార గౌరీ వ్రతం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13వ తేదీ సోమవారం కేదార గౌరీవ్రతం నిర్వహించనున్నట్లు ఈవో సాగర్‌బాబు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆలయంలోని శ్రీకృష్ణదేవరాయ మండపంలో ఉదయం 7 గంటల నుంచి సామూహిక శ్రీకేదార గౌరీ వ్రతం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రకృతి సేద్యంతో అధిక దిగుబడి


ప్రకృతి వ్యవసాయంపై అవహన కల్పిస్తున్న అధికారులు

వాకాడు : ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి పొందవచ్చునని సేంద్రియ సాగు మాస్టర్ ట్రినర్(ఎంటీ) అనంతారావు తెలిపారు. శుక్రవారం మండలంలోని పంబలి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రాంబాబు, రాజేష్, ఏడుకొండలు, పద్మ, రమణమ్మ, స్వప్న, వేణు, పాల్గొన్నారు.